గోవధ చేస్తున్న ఒకరిపై కేసు

గిర్మాజీపేట, నవంబర్ 23: గోవధ చేస్తున్న ఒకరిపై కేసు నమోదు చేసి పది గోవులు, రెండు గేదెలను స్వాధీనం చేసుకున్నట్లు ఇంతెజార్‌గంజ్ సీఐ ఎంఏ షుకూర్ తెలిపారు. మండిబజార్ నిజాంపుర కాలనీకి చెందిన ఎండీ జహీర్ గోవధ చేసి మాంసం విక్రయించేందుకు పది గోవులు, రెండు గేదెలను కొనుగోలు చేసి తన ఇంటి వద్ద ఉంచాడు. సమాచారం అందుకున్న ఎస్సై చాంద్‌పాషా సిబ్బందితో కలిసి వెళ్లి గోవులు, గేదెలను స్వాధీనం చేసుకున్నారు. అతడిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

వనభోజనాలకు తరలిరావాలి

ఖిలారంగల్/కాశీబుగ్గ, నవంబర్ 23: ఖిలావరంగల్ మైదానంలో ఆదివారం నిర్వహించనున్న కార్తీకమాస వనభోజనాలకు పద్మశాలీలు భారీగా తరలిరావాలని పోపా రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివా, పద్మశాలీ సంఘం పట్టణ గౌరవ అధ్యక్షుడు కుసుమ సతీశ్ వేర్వేరుగా శనివారం కోరారు. ఉదయం నుంచి సాయంత్రం వివిధ పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.

14 మంది అరెస్టు

నర్సంపేట, నవంబర్ 23: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో చిత్తుబొత్తు ఆడుతున్న 14 మందిని అరెస్టు చేసినట్లు సీఐ రమణమూర్తి తెలిపారు. కొంతకాలంగా మార్కెట్ ఆవరణలో డబ్బులు పెట్టి చిత్తు బొత్తు ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు దాడులు చేసిన 14 మందిని అదుపులోకి తీసుకోడంతోపాటు వారి నుంచి రూ. 1600 నగదు, ఏడు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిలో పంబి రమేశ్, సంగెపు దేవేందర్, వళిశెట్టి ధర్మేంద్ర, కాసరబాధ రవీందర్, గందె చంద్రమౌళి, నూనె సతీశ్, గడ్డం వెంకన్న, అడ్డగట్ల సరేందర్, ఎర్రబెల్లి రాజు, వేణు, జీవన్, రాకేశ్, దొంగల సురేశ్ ఉన్నారు.

పోస్టాఫీసు సందర్శన

నర్సంపేట, నవంబర్ 23: పట్టణంలోని పోస్టాఫీసును బాలాజీ హైస్కూల్, అక్షర పాఠశాల విద్యార్థులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలు పోస్టాఫీసుకు వచ్చి ఉత్తరాలు వేయడం, మనీ ఆర్డర్ చేయడం, రిజిస్టర్ పోస్టులు చేయడం, పింఛన్లు పొందడం, ఆరోగ్యబీమా సదుపాయాల గురించి విద్యార్థులు తెలుసుకున్నారు.

వేడుకలను విజయవంతం చేయాలి

ఖిలావరంగల్, నవంబర్ 23: పడమరకోటలో ఆదివారం నుంచి మూడు రోజులపాటు నిర్వహించనున్న బొడ్రాయి పంచమ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఇనుమల మల్లేశం కోరారు. నేడు ఉదయం 8.30 గంటల నుంచి గోపూజ, ఆరాధనలు, హోమాలు, సోమవారం కంకుమార్చన, బొడ్రాయికి జలాభిషేకం, మంగళవారం దేవతామూర్తులకు అలంకరణ, హారతి, మంత్రపుష్పం, మహానివేదన, మధ్యాహ్నం అన్నదానం ఉంటుందన్నారు.

ఎనుమాముల మాజీ ఎంపీటీసీ భిక్షపతి మృతి

భిక్షపతి(ఫైల్)

కాశీబుగ్గ, నవంబర్ 23: సుందరయ్యానగర్‌కు చెందిన ఎనుమాముల మాజీ ఎంపీటీసీ బలభద్ర భిక్షపతి(70) శనివారం ఉదయం మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వివిధ పార్టీల నాయకులు భిక్షపతి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

సంపాదించుకోవచ్చు

★ మీ ఇంటి వద్ద ఉండి రోజుకు 2 గం|| చేతివ్రాత ద్వారా నెలకు 10 వే||ల నుండి 15 వే||ల వరకు సంపాదించుకోవచ్చు. పూర్తి వివరములకు కాల్ చేయండి. సెల్: 6304484084.
NTK-325695

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

కొనుగోలు కేంద్రం ప్రారంభం

నమస్తే తెలంగాణ కథనానికి స్పందన

నల్లబెల్లి, నవంబర్ 23: ఎట్టకేలకు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం అధికారులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు ప్రారంభించారు. 'అన్నదాత దిగాలు' శీర్షికన ఈ నెల 22న నమస్తే తెలంగాణలో కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మామిండ్లవీరయ్యపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపీడీవో నర్సింహమూర్తి, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ ప్రారంభించారు.

డేటా ఎంట్రీని పక్కాగా చేయాలి

వర్ధన్నపేట, నవంబర్ 23: గ్రామాల వారీగా నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే వివరాల డేటా ఎంట్రీని పక్కాగా పూర్తి చేయాలని కలెక్టర్ సత్యశారద సిబ్బందిని ఆదేశించారు. శనివారం ఆమె వర్ధన్నపేట ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేశారు. సర్వే వివరాలను మండలాల వారీగా ఆన్‌లైన్ చేసేందుకు డేటా ఎంట్రీ చేపట్టామన్నారు. కంప్యూటర్ ఆపరేటర్లకు నిపుణులతో అవగాహన కల్పించామన్నారు. ఎన్యుమరేటర్లు ఇచ్చిన వివరాల్లో పొరపాట్లు లేకుండా కంప్యూటరైజ్ చేయాన్నారు. తప్పులు జరిగితే అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో రాంరెడ్డి, సీపీవో గోవిందరాజన్, తహసీల్దార్ విజయ్‌సాగర్, ఎంపీడీవో వెంకటరమణ, ఈడీఎం రాజ్‌కుమార్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నర్సంపేటరూరల్, నవంబర్ 23: నాగుర్లపల్లిలో మాజీ సర్పంచ్ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శనివారం పరామర్శించారు. మాజీ సర్పంచ్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు గంగాడి తిరుపతిరెడ్డి తండ్రి మోహన్‌రెడ్డి(76) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పెద్ది నాగుర్లపల్లికి చేరుకొని మోహన్‌రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, క్లస్టర్ ఇన్‌చార్జిలు మచ్చిక నర్సయ్యగౌడ్, కడారి కుమారస్వామి, మోతె పద్మనాభరెడ్డి, మోతె జయపాల్‌రెడ్డి, కట్ల సుదర్శన్‌రెడ్డి, నాయకులు దేశిని ఆనంద్, పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, మచ్చిక సతీశ్ ఉన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఈవో కార్తీక్

వరికొయ్యలపై రైతులకు అవగాహన

సంగెం, నవంబర్ 23: మండలంలోని బిక్కోజీనాయక్ తండాలో శనివారం వరికొయ్యలపై ఏఈవో కార్తీక్ రైతులకు అవగాహన కల్పించారు. వరి పంట కోసిన తర్వాత ఎకరానికి 50 కిలోల ఎస్‌ఎస్‌పీ, 10 నుంచి 15 కిలోల యూరియ వరి కొయ్యలపై చల్లాలన్నారు. ఆ తర్వాత నీల్లు పెట్టి అవి కుల్లిపోయిన తర్వాత రోటవేటర్‌తో కలియదున్నుకోవాలని సూచించారు. ఇలా చేయటం వల్ల సల్ఫర్, బాస్వరం పోషకాలు విడుదలవుతాయని, రసాయన ఎరువుల వాడకం తగ్గి ఖర్చు తగ్గుతుందన్నారు.

26న ర్యాలీని జయప్రదం చేయాలి

కాశీబుగ్గ, నవంబర్ 23: కేంద్ర ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 26న వరంగల్ రైల్వేస్టేషన్ నుంచి చౌరస్తా వరకు నిర్వహించనున్న ర్యాలీని జయప్రదం చేయాలని రైతు, కార్మిక సంఘాల నాయకులు కోరారు. లక్ష్మీపురంలోని మోడల్ కూరగాయల మార్కెట్‌లో శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గంగుల దయాకర్, వీరగోని శంకరయ్య, గోనె కుమారస్వామి, సోమిడి శ్రీనివాస్, రాచర్ల బాలరాజు, ముక్కెర రామస్వామి, గన్నారపు రమేశ్ పాల్గొన్నారు.

కరాటేలో గురుకులం విద్యార్థిని ప్రతిభ

రాయపర్తి, నవంబర్ 23: గోవాలో ఇటీవల జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో మండలకేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఎం.హరిప్రియ ప్రతిభ కనబర్చి బంగారు పతకం, కాంస్య పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ సముద్రాల సరిత తెలిపారు. ఈ సందర్భంగా గురుకులంలో శనివారం హరిప్రియను అభినందించారు.

మోహన్‌రావును సన్మానిస్తున్న ప్రతినిధులు

భవన కమిటీ చైర్మన్‌గా డాక్టర్ బందెల మోహన్‌రావు

వరంగల్‌చౌరస్తా, నవంబర్ 23: ఐఎంఏ వరంగల్ విభాగం భవన కమిటీ చైర్మన్‌గా జాతీయ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ బందెల మోహన్‌రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం ఐఎంఏ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మోహన్‌రావును సన్మానించారు. కార్యక్రమంలో ఐఎంఏ వరంగల్ అధ్యక్షుడు డాక్టర్ అన్వర్‌మియా, డాక్టర్ నాగార్జునరెడ్డి, డాక్టర్ కస్తూరి ప్రమీల, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ రాకేశ్, డాక్టర్ అనంద్ భోగ్రే, డాక్టర్ సుధాకర్‌రెడ్డి, డాక్టర్ అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

నెక్కొండ, నవంబర్ 23: ఈ 27, 28న జరగనున్న పాదయాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు నందగిరి రజినీకాంత్ పిలుపునిచ్చారు. పాదయాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు కొత్త సంపత్‌రెడ్డి, కవులు, కళాకారుల రాష్ట్ర కో కన్వీనర్ శ్రీనివాస్, జిల్లా మీడియా అధికార ప్రతినిధి నర్మెట్ట యాదగిరి, జిల్లా కార్యదర్శి కత్తుల సదానందం, జిల్లా కార్యదర్శి భాగ్యలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షురాలు చాడ సరిత, డివిజన్ అధికార ప్రతినిధి న్యాయవాది బొడ్డుపల్లి అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ శ్రేణులపై అక్రమ కేసులు

- ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు
- బలహీన వర్గాలపై పోలీసుల ప్రతాపం
- పోలీస్ కేసులకు భయపడేది లేదు
- 25న మానుకోట సభను జయప్రదం చేయాలి
- ప్రజా సంక్షేమాన్ని మరిచిన కాంగ్రెస్
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, నవంబర్ 23: బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ధ్వజమెత్తారు. నర్సంపేట పట్టణంలోని వాసవీ కల్యాణ మండపంలో శనివారం ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ నియోజకవర్గ ముఖ్య నాయకులు, మాజీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు, క్లస్టర్ బాధ్యులు, పార్టీ మండల అధ్యక్షులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో పోలీస్ వ్యవస్థ పూర్తిగా దిగజారిందని విమర్శించారు.

పోలీసుల చర్యలు హద్దు మీరుతున్నాయని హెచ్చరించారు. ఉన్నతస్థాయి అధికారులకు ఫిర్యాదు చేసి లేఖలు రాసినా పరిష్కారం లేదన్నారు. మున్సిపాలిటీ, తండాలు, గ్రామాల్లో భూతగాదాల్లో పోలీసుల జోక్యం పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అమాయకులైన గిరిజనులు, దళితులు, బలహీన వర్గాల ప్రజలపై పోలీసులు ఏకపక్షంగా కేసులు పెడుతున్నారని ఆరోపించారు. బీఆర్‌ఎస్ నాయకులపైనా అక్రమ కేసులు బనాయిస్తున్నారని తెలిపారు. అక్రమ కేసులు పెడుతున్న ఎస్సైలు, సీఐలను గుర్తించినట్లు చెప్పారు. వారికి దీటుగా పార్టీ మండల నాయకులు పని చేయాలని కోరారు.

న్యాయ పోరాటం చేస్తాం..

అవినీతి, అక్రమ కేసులపై రాష్ట్రస్థాయి ఏజెన్సీలను సంప్రదించి న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. హైకోర్టు, ఎస్సీ, ఎస్టీ కమిషన్లు, హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు చేయడానికి బీఆర్‌ఎస్ లీగల్‌సెల్ అడ్వకెట్లను ఏర్పాటు చేసినట్లు పెద్ది సుదర్శన్‌రెడ్డి వివరించారు. నెక్కొండ, చెన్నారావుపేట, నర్సంపేట, పోలీస్‌స్టేషన్లలో ఎక్కువ అక్రమ కేసులు నమోదు చేస్తున్నారన్నారు. అధికార పార్టీ నాయకులు, పోలీసులు చేస్తున్న అవినీతి, అక్రమాలపై అన్ని ఆధారాలు ఉన్నట్లు వెల్లడించారు. అవసరమైతే పోలీస్‌స్టేషన్ల ఎదుట నిరసనలు, ధర్నాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కేసులకు భయపడొద్దని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. లగచర్ల బాధితులకు అండగా నిలిచేందుకు ఈ నెల 25న మహబూబాబాద్‌లో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

త్వరలోనే కేసీఆర్‌తో సమావేశం

నర్సంపేట నియోజకవర్గంలో ఈ నెల 29న దీక్షా దివస్‌ను పెద్ద ఎత్తున నిర్వహించాలని పెద్ది పిలుపునిచ్చారు. త్వరలోనే నర్సంపేట నియోజవర్గ శ్రేణులతో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌తో ప్రత్యేక సమావేశం ఉంటుందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో ప్రజా సమస్యలు, రైతుల సమస్యలు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ధాన్యం, పత్తి కొనుగోళ్లకు దిక్కే లేదని ఎద్దేవా చేశారు. సంవత్సర కాలంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా నర్సంపేటలో జరగలేదని ఎద్దేవా చేశారు. తాను తీసుకొచ్చిన నిధులతోనే ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయని గుర్తుచేశారు.

పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

- కలెక్టర్ సత్య శారద
- జిల్లావ్యాప్తంగా మధ్యాహ్న భోజనం తనిఖీ

పోచమ్మమైదాన్: మట్టెవాడ జడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులతో సంభాషిస్తున్న కలెక్టర్

పోచమ్మమైదాన్, నవంబర్ 23: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని కలెక్టర్ సత్య శారద వంట నిర్వాహకులు, ఉపాధ్యాయులను ఆదేశించారు. సర్కారు బడుల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును స్వయంగా పరిశీలించేందుకు శనివారం ఆమె మట్టెవాడ, ఆటోనగర్‌లోని గిర్మాజీపేట ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మట్టెవాడ పాఠశాలలోని ఫిర్యాదుల పెట్టెను పరిశీలించగా, మధ్యాహ్న భోజనం సరిగా వండడం లేదని అందులో చీటి రాసి విద్యార్థులు వేశారు. దాన్ని పరిశీలించిన కలెక్టర్ కారణాలను పరిశీలించాలని డీఈవో జగదీశ్వర్‌ను ఆదేశించారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో సంభాషించారు. అలాగే, విద్యార్థుల కోసం తయారు చేసిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వంటగదిని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని తెలిపారు. ఆమె వెంట వరంగల్ తహసీల్దార్ ఎండీ ఇక్బాల్ ఉన్నారు.

సర్కారు బడుల్లో విస్తృత తనిఖీలు..

నెక్కొండ/ఖానాపురం/నల్లబెల్లి/సంగెం/పర్వతగిరి: అలాగే, డీఏవో, మండల ప్రత్యేక అధికారి కె.అనురాధ నెక్కొండ మండలంలోని దీక్షకుంట, సీతారాంపురం, ముదిగొండలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచనలు చేశారు. తర్వాత నెక్కొండ, ముదిగొండ, దీక్షకుంట, సీతారాంపురంలో మక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణ చర్యలను రైతులకు వివరించారు. గుండ్రపల్లి, పెద్దకొర్పోలులోని కేజీబీవీని తహసీల్దార్ రాజ్‌కుమార్ సందర్శించారు. ఖానాపురం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఎంపీడీవో భారతి వేర్వేరుగా తనిఖీ చేశారు. నల్లబెల్లిలోని కేజీబీవీని తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఆర్ఐ తనిఖీ చేశారు. సంగెం మండలంలోని కుంటపల్లి, సంగెం, తిమ్మాపురం, తీగరాజుపల్లి, గాంధీనగర్ సర్కారు బడులు, అంగన్‌వాడీ కేంద్రాలు, గవిచర్ల మోడల్ స్కూల్, కేజీబీవీని తహసీల్దార్ రాజ్‌కుమార్ తనిఖీ చేశారు. పర్వతగిరిలోని కేజీబీవీ, మోడల్ స్కూల్‌ను తహసీల్దార్ వెంకటస్వామి సందర్శించారు.

గిర్మాజీపేట స్కూల్ కుకింగ్ ఏజెన్సీ రద్దు

పోచమ్మమైదాన్: వరంగల్ ఆటోనగర్‌లోని గిర్మాజీపేట ఉన్నత పాఠశాలలో కుకింగ్ ఏజెన్సీని రద్దు చేస్తూ డీఈవో జ్ఞానేశ్వర్ హెచ్‌ఎంను ఆదేశించారు. ఏఎంవో సృజన్‌తేజ, ఎంఈవో గంప అశోక్‌కుమార్, హెచ్‌ఎం నాగమణి, సీనియర్ ఉపాధ్యాయుడు భూపాల్‌తో కలిసి డీఈవో మధ్యాహ్న భోజనాన్ని చూసి విస్తుపోయారు. సుచీశుభ్రత పాటించడం లేదని, అన్నంలో రాళ్లు వస్తున్నాయని, సరిపడా వండడం లేదని, తాము ఇంటి నుంచే భోజనం తెచ్చుకుంటున్నామని విద్యార్థులు తెలిపారు. దీంతో ఏజెన్సీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

సైన్స్‌ఫేర్‌ను విజయవంతం చేయాలి: డీఈవో

సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో జ్ఞానేశ్వర్

నర్సంపేటరూరల్, నవంబర్ 23: జిల్లాస్థాయి సైన్స్‌ఫేర్‌ను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని డీఈవో మామిడి జ్ఞానేశ్వర్ కోరారు. మహేశ్వరంలోని శివాని హైస్కూల్‌లో శనివారం జిల్లాస్థాయి సైన్స్‌ఫేర్ కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లతో ఆయన సమీక్షించారు. ఈ నెల 26 నుంచి 28వ తేదీ వరకు జిల్లాస్థాయి బాలల వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించనున్నట్లు డీఈవో చెప్పారు. ఇందుకోసం 17 కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు 26న ఉదయం ఎగ్జిబిట్లతో రావాలని, అక్కడే రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకొని ఎగ్జిబిట్లను ప్రదర్శనకు సిద్ధం చేసుకోవాలన్నారు. 26న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, 27న ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు, 28న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యార్థుల సందర్శనకు అవకాశం ఉంటుందని వెల్లడించారు. 6 నుంచి 8వ తరగతి విద్యార్థులు జూనియర్స్, 9 నుంచి 12వ తరగతి విద్యార్థులు సీనియర్స్ విభాగంలో ఎగ్జిబిట్లు ప్రదర్శించాలని సూచించారు. సమీక్షలో జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్, ఏఎంవో సృజన్‌తేజ, డీసీఈబీ కార్యదర్శి గారె కృష్ణమూర్తి, ఎంఈవో కొర్ర సారయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం డీఈవో నర్సంపేట పట్టణం సర్వాపురం ఎస్సీకాలనీ ఎంపీపీఎస్‌ను ఏఎంవోతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు సూచనలు చేశారు.

దొంగతనం చేస్తున్న యువకుల అరెస్టు

దుగ్గొండి, నవంబర్ 23: దొంగతం చేస్తున్న ఆరుగురిని గిర్నిబావిలో అరెస్టు చేసినట్లు ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. దుగ్గొండి సీఐ సాయిరమణ ఆధ్వర్యంలో శనివారం ఉద యం వాహన తనిఖీలు చేస్తున్నారు. వరంగల్ వైపు నుంచి నర్సంపేటకు వెళ్తున్న కారు ను ఆపి తనిఖీ చేశారు. అందులో బంగారు ఆభరణాలు కనిపించాయి. వాటిని పోలీసులు స్వాధీనం చేసుకొని విచారించగా, ఈ నెల 14న గిర్నబావిలోని ఓ ఇంట్లో దొంగిలించినట్లు యువకులు ఒప్పుకున్నారు. దీంతో వరంగల్ కాశీబుగ్గకు చెందిన కేశబోయిన రంజిత్(21), మేకల నిఖిల్(20), తాటికాయల బన్నీ ప్రభాస్‌తో పాటు మరో ముగ్గురు మైనర్లను అదుపులోకి తీసుకున్నారు. ఇందు లో ఓ బాలుడు 8 నేరాలకు పాల్పడినట్లు సీఐ వెల్లడించారు. వీరిని రిమాండ్‌కు తరలించారు. తనిఖీల్లో హెడ్ కానిస్టేబుళ్లు శ్రీనివాస్, రంజిత్, వెంకటేశ్వర్లు, రాజశేఖర్, రాకేశ్, షబ్బీర్ పాల్గొన్నారు.

సర్కారు బడిలో గ్యాస్ లీకేజీపై విచారణ

పోచమ్మమైదాన్, నవంబర్ 23: వరంగల్ ఎల్‌బీనగర్‌లోని ప్రభుత్వ చార్‌బౌళి ఉన్నత పాఠశాలలో గ్యాస్ లీకేజీ ఘటనపై ఎంఈవో గంప అశోక్‌కుమార్ శనివారం విచారణ జరిపారు. వంట గదిలోని గ్యాస్ స్టవ్, సిలిండర్లు, పరిసరాలను పరిశీలించారు. గ్యాస్ లీకేజీకి గల కారణాలను ఉపాధ్యాయులు, వంట మనుషులు, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వంట పూర్తయిన తర్వాత, వెళ్లేటప్పుడు గ్యాస్ స్టవ్, సిలిండర్లను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు టెన్త్ విద్యార్థులకు క్రమం తప్పకుండా సాయంత్రం ప్రత్యేక క్లాసులు తీసుకోవాలని సూచించారు. విధిగా సమయపాలన పాటించాలన్నారు. ఆయన వెంట హెచ్‌ఎం మాధవి, ఇన్‌చార్జి రఫీ, నర్సింగరావు, రవీందర్ ఉన్నారు.

లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలి

ఖిలావరంగల్, నవంబర్ 23: మరణించిన వర్కింగ్ జర్నలిస్టుల కుటుంబ సభ్యులు లైఫ్ సర్టిఫికెట్లను ఈ నెల 27లోగా కలెక్టరేట్‌లోని డీపీఆర్వో కార్యాలయంలో అందజేయాలని డీపీఆర్వో ఎండీ అయూబ్ అలీ ఒక ప్రకటనలో కోరారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు చెందిన లబ్ధిదారులకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమ నిధి నుంచి ప్రతినెల రూ. 3 వేల పింఛన్ అందజేస్తారని తెలిపారు.

'సింహగర్జన'ను జయప్రదం చేయాలి

పర్వతగిరి, నవంబర్ 23: మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ కడారి కుమార్, మండల అధ్యక్షుడు మాడుగుల రాజు పిలుపునిచ్చారు. శనివారం మండలకేంద్రంలోని చౌరస్తాలో పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో చీదురు తిరుపతి, దామెర సారంగపాణి, రజినీకాంత్, చీదురు మల్లేశ్, పరశురాములు, స్వామి, మధు, రాహుల్, గోనె ఈశ్వర్, చిదురు రఘు, యశ్వంత్, గోనె రాజు, ఏడెల్లి ఈశ్వర్ పాల్గొన్నారు.

వాహనదారులు హెల్మెట్ ధరించాలి

నర్సంపేట, నవంబర్ 23: ద్విచక్ర వాహనదారులు భద్రత కోసం హెల్మెట్ ధరించచాలని నర్సంపేట సీఐ రమణమూర్తి కోరారు. నర్సంపేటలో చైతన్య పాఠశాల విద్యార్థులతో శనివారం సేఫ్ ఇండియా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులకు గులాబీ పూలు ఇచ్చి హెల్మెట్ ధరించాలని కోరారు. ఎస్సై అరుణ్‌గౌడ్ పాల్గొన్నారు.

ఈవోకు వినతిపత్రం ఇస్తున్న నల్లా భారతి

'పెండింగ్ బిల్లులు చెల్లించాలి'

గిర్మాజీపేట, నవంబర్ 23: నర్సంపేట ప్రాజెక్టు పరిధిలో జనవరి 2024 నుంచి ఇప్పట వరకు గ్యాస్, కూరగాయల బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆమె వరంగల్‌లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయానికి వెళ్లి ఈవో రేవతికి వినతిపత్రం అందజేశారు. ఆమె వెంట నర్సంపేట ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి బత్తిని శిరీష, అధ్యక్షురాలు రమాదేవి, సుజాత, సచీదేవి ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

వరంగల్‌చౌరస్తా, నవంబర్ 23: ప్రజా సమస్యలు పరిష్కరించడానికి నిరంతరం చర్యలు చేపడుతున్నట్లు వరంగల్ 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. డివిజన్ పరిధిలో పాదచారులను ఇబ్బందులకు గురి చేస్తూ, దాడులకు పాల్పడుతున్న వీధి కుక్కలను గ్రేటర్ కార్పొరేషన్ సిబ్బంది సహకారంతో బంధించారు. ప్రగతినగర్ నుంచి ఉర్సుగుట్ట బైపాస్ రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొదలను తొలగించినట్లు తెలిపారు. ఆయన వెంట డివిజన్ జవాన్లు కొమురెల్లి, ప్రశాంత్, సిబ్బంది ఉన్నారు.



రాంరెడ్డిని సత్కరిస్తున్న ఉద్యోగులు

నిబద్ధతతో పని చేయాలి: జడ్పీ సీఈవో

వర్ధన్నపేట, నవంబర్ 23: ప్రభుత్వ ఉద్యోగులు నిబద్ధతతో పని చేస్తేనే ప్రజల్లో మంచి గుర్తింపు వస్తుందని జడ్పీ సీఈవో రాంరెడ్డి సూచించారు. తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా వర్ధన్నపేట ఎంపీడీవో కార్యాలయానికి వచ్చిన ఆయనను శనివారం ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కలిసి సత్కరించారు. కార్యక్రమంలో ఉద్యోగులు రవీందర్, ప్రభుదాస్, గాయల సుమన్, కార్యదర్శులు పాల్గొన్నారు.

పైడిపల్లిలో పశువైద్య శిబిరం

కాశీబుగ్గ, నవంబర్ 23: వరంగల్ 3వ డివిజన్ పైడిపల్లిలో శనివారం పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ సంయుక్తంగా చేపట్టిన కార్యక్రమంలో కార్పొరేటర్ జన్ను షీభారాణి–అనిల్ పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎనుమాముల పశువైద్యాధికారి డి.భగీరథి, దమ్మన్నపేట వైద్యాధికారి ఏ రాజేందర్‌నాయక్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ ఐలయ్య పాల్గొన్నారు.

26న సబ్ జూనియర్స్ అథ్లెటిక్స్ ఎంపికలు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 23: వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 26న ఉదయం 9 గంటలకు హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం(జేఎన్‌ఎస్)లో సబ్ జూనియర్స్ అథ్లెటిక్స్ మీట్ అండర్ –8, 10, 12 బాయ్స్ అండ్ గర్ల్స్‌కు నిర్వహించనున్నట్లు కార్యదర్శి వి.యుగేందర్‌రెడ్డి తెలిపారు. అండర్–1 బాయ్స్, గర్ల్స్‌కు 50 మీటర్లు, 300, కిట్స్ జావెలిన్, అండర్–10 బాయ్స్, గర్ల్స్‌కు 100, 300, లాంగ్‌జంప్, కిడ్స్ జావెలిన్, అండర్–12 బాయ్స్, గర్ల్స్‌కు 100, 400, 600, లాంగ్‌జంప్, కిడ్స్ జావెలిన్ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో ఎంపికైన వారు డిసెంబర్ 1న మంచిర్యాలలో జరగనున్న 10వ తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో పాల్గొంటారని తెలిపారు. వివరాలకు వి.యుగేందర్‌రెడ్డి 9866564422, పి.మహేందర్ 9618828299, బి.కృష్ణమూర్తి 9000354465 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

వరంగల్‌లో పోలింగ్ బూత్‌లో ఓటరు నమోదు వివరాలు తెలుసుకుంటున్న ఎన్నికల అబ్జర్వర్ అయేషా మస్రత్ ఖనం

ఓటరు నమోదు ప్రత్యేక శిబిరాలు

పర్వతగిరి/వర్ధన్నపేట/పోచమ్మమైదాన్, నవంబర్ 23: నూతన ఓటర్ల నమోదు కోసం గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ శనివారం నుంచి మూడు రోజులపాటు 18 ఏళ్లు నిండిన యువతీ యువకుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. పర్వతగిరి మండలంలోని చింతనెక్కొండ, ఏనుగల్లులో ఆర్ఐ భూక్యా కస్నానాయక్ బీఎల్‌వోలతో మాట్లాడారు. అలాగే, వరంగల్ మండలం ప్రభుత్వ గిర్మాజీపేట పాఠశాలలోని 10, 11, 12 పోలింగ్ బూత్‌లు, వర్ధన్నపేట మండలం కట్ర్యాలలోని పోలింగ్ బూత్‌లను ఎన్నికల అబ్జర్వర్ అయేషా మస్రత్ ఖనం పరిశీలించారు. ఓటరు నమోదుకు శని, ఆదివారాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని, 18 ఏళ్లు నిండిన యువత ఓటుహక్కు నమోదు చేసుకునేలా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని బీఎల్‌వోలకు సూచించారు.

వర్ధన్నపేట: పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ బర్త్ డే వేడుకలు

వర్ధన్నపేట/గీసుగొండ/పర్వతగిరి, నవంబర్ 23: బీఆర్‌ఎస్ నేత, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ పుట్టిన రోజు వేడుకలను బీఆర్‌ఎస్ నాయకులు శనివారం మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. వర్ధన్నపేట అంబేద్కర్ సెంటర్‌లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి పటాకులు కాల్చారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మార్గం భిక్షపతి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, మున్సిపల్ వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు. అలాగే, గీసుగొండలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు రాజేందర్, నాయకులు శ్రీకాంత్, ప్రమోద్, సంతోష్, గోపాల్, జహీర్, సారంగం, రామారావు పాల్గొన్నారు. అలాగే, పర్వతగిరిలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. నాయకులు శ్రీనివాస్, ఎం రాజు, దుర్గారావు, వెంకన్న, శ్యామ్‌గౌడ్, పీ రాజు, భాస్కర్, విజయ, కుమార్‌స్వామి, వెంకట్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వృత్తిలో నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

వరంగల్‌చౌరస్తా, నవంబర్ 23: విద్యార్థులు తాము ఎంచుకున్న వృత్తి విద్యా కోర్సుల్లో రాణిస్తూ నైపుణ్యాలు పెంపొందించుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్‌సుమన్ సూచించారు. ఎంజీఎంలో వృత్తి నైపుణ్య శిక్షణ పొందుతున్న విద్యార్థుల రికార్డులను శనివారం ఆయన పరిశీలించారు. శిక్షణ సమయంలో తెలుసుకున్న విషయాలను ఎప్పటికప్పుడు రాసుకోవాలన్నారు. అనంతరం ఇండస్ట్రీయల్ ఎస్టేట్స్‌లో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆయన వెంట ఎంజీఎం వైద్యాధికారులు, కళాశాల ఇన్‌చార్జి కల్పన, ప్రేమలత, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన మహిళా క్రీడాకారులు

జిల్లాస్థాయి సీనియర్ మహిళల కబడ్డీ సెలక్షన్స్

కాశీబుగ్గ, నవంబర్ 23: వరంగల్ ఓసిటీ స్టేడియంలో శనివారం జిల్లాస్థాయి సీనియర్ మహిళల కబడ్డీ సెలక్షన్స్ నిర్వహించారు. జిల్లాలోని 13 మండలాలకు చెందిన 75 మంది మహిళా క్రీడాకారులు పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 7 నుంచి 10వ తేదీ వరకు హైదరాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సీనియర్ మహిళల కబడ్డీ పోటీల్లో వరంగల్ జట్టు తరపున పాల్గొంటారని తెలిపారు. అనంతరం నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులను సన్మానించారు. అసోసియేషన్ అధ్యక్షుడు రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎండీ అబ్దుల్లాఖాన్, చైర్మన్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్‌గౌడ్, కక్కెర్ల మల్లికార్జున్, అత్తర్‌పాషా, ముఖర్జీ, 13 మండలాల అధ్యక్ష కార్యదర్శులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

బ్యాటరీ ఆపరేటర్ స్ప్రేయర్లు పంపిణీ

వరంగల్‌చౌరస్తా, నవంబర్ 23: చిన్న, సన్నకారు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఆధునిక యంత్ర పరికరాల రూపకల్పనపై మరింత దృష్టి నిలుపుతామని కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న, ఐఐటీ ఖరగ్పూర్ హైదరాబాద్ చాప్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ వై.వి.సతీశ్ అన్నారు. పీవీ నర్సింహారావు పశువైద్య కళాశాల ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపికైన రైతులకు ఉచితంగా బ్యాటరీ ఆపరేటర్ స్ప్రేయర్లు పంపిణీ చేశారు. వ్యవసాయ రంగంలో ఖర్చు తగ్గించుకునేందుకు ఆధునిక యంత్రాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. డాక్టర్ నాగరాజు, ఆర్.రమేశ్, కేవీకే వ్యవసాయ శాస్త్రవేత్తలు అరుణ్‌జ్యోతి, సౌమ్య, రాజు, శశాంక్, సాయికిరణ్, గణేశ్ పాల్గొన్నారు.

స్ప్రేయర్లు పంపిణీ చేస్తున్న అధికారులు, శాస్త్రవేత్తలు